మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి

ఎమ్మెల్యే జీఎస్ఆర్

డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11 : భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధి కుందూరుపల్లి, భాస్కరగడ్డలో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.కోటితో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు ఇటీవల అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీసీ, డ్రైనేజీ పనులను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్

మోడల్ స్కూల్ సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

కాటారం, సెప్టెంబర్ 11 : మండలంలోని గంగారం మోడల్ స్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదేశించారు. బుధవారం మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల మోడల్ స్కూల్ పరిశీలనలో ఆదేశించారు. దీంతో సబ్ కలెక్టర్ స్కూల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు అవసరమైన వసతులు, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీవో వీర స్వామి, ఏఈ తిరుపతి ఉన్నారు.

గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపివేయాలి

దీక్షలో పాల్గొన్న ఆర్ఎంపీ, పీఎంపీలు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 11 : మండలంలోని పలు గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు, క్లినిక్‌లపై అధికారుల చేపడుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొబ్బ మధుసూదన్‌రెడ్డి, జన్నారపు రమేశ్ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామీణ వైద్యులే ప్రజలకు దిక్కుగా ఉంటూ సేవలు అందిస్తున్నారని అన్నారు. దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇచ్చిన జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని, గౌరవ వేతనం అందించాలని, ప్రభుత్వంలో గుర్తింపుతోపాటు వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు పెండెం హేమాద్రి, మండల గౌరవ అధ్యక్షుడు యానాల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మర్రి శ్యాంబాబు, పోచంకారి అనుపరాజేందర్‌తోపాటు పలు గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

ఇద్దరు ఏఈవోల నియామకం

మహాముత్తారం, సెప్టెంబర్ 11 : మండలానికి ఇద్దరు మండల వి స్తరణ అధికారులను నియమించినట్లు మండల నోడల్ అధికారి శివకృష్ణ బుధవారం తెలిపారు. ఇక్కడ పని చేసిన ఏఈవోలు బదిలీపై వెళ్ల గా వారి స్థానంలో మహాముత్తారం క్లస్టర్ ఏఈవోగా ఆర్ ప్రవళిక, బో ర్లగూడెం క్లస్టర్ ఏఈవోగా ఆర్ శశివర్ధన్ నియమితులయ్యారు. రైతులు తమ క్లస్టర్లలో రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, పీఎం కిసా న్, పంటల నమోదుకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

కాళేశ్వరం ఆలయంలో రికార్డుల పరిశీలన

కాళేశ్వరం, సెప్టెంబర్ 11: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఈవో మారుతి పలు కౌంటర్లలో రికార్డులను తనిఖీ చేశారు. కౌంటర్లలో సిబ్బంది పనితీరు, భక్తులతో మాట్లాడే పద్ధతిని పరిశీలించి పలు సూచనలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సేల్: 9553255936
NTW-326316

★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

హైకోర్టు తీర్పు హర్షణీయం

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 11 : మూడు నెలల్లో బీసీ కుల గణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పునివ్వడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని హర్షం వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణన లెక్కలను నోటిఫై చేసి దాని ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆయన సూచించారు. లేకుంటే బీసీ కులస్తులమంతా కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గిరిజనేతరులకు పట్టాలు చేయడం నిలిపివేయాలి

వాజేడు, సెప్టెంబర్ 11 : ఏజెన్సీలో ఎటువంటి హక్కులు లేని గిరిజనేతరులకు పట్టాలు చేయడం తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ వీరభద్రప్రసాద్‌కు ఆదివాసీ నవనిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నరసింహమూర్తి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వాజేడు మండల ఏఎన్ఎస్ నాయకులు మోడెం నాగరాజు, పర్సిక రామకృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ములుగురూరల్, సెప్టెంబర్ 11 : దేవగిరిపట్నం గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి వాంకుడోతు జహర్‌లాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పరామర్శిస్తున్న నాగజ్యోతి

ప్రభుత్వ భూములకు కంచె ఏర్పాటు చేయాలి

- సర్కారు ఆస్తులను కబ్జా చేస్తే చర్యలు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 11 : మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇనుప కంచె ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. బుధవారంకౌన్సిల్ హాల్‌లో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులు అభివృద్ధికి వినియోగించాలని, కార్మికుల నివాస గృహాలకు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి గనుల ఏర్పాటులో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఆ ప్రాంత అభివృద్ధి బాధ్యత సంస్థ తీసుకుంటుందని చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.సింగరేణి పరిధిలో ఉన్న వార్డుల్లో వ్యర్థాలు తొలగించడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా హోర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలన్నారు. ఎమ్మార్పీకే మద్యం విక్రయాలు చేపట్టాలని, సిండికేట్ బుండ్ కావాల్సారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలని పోలీస్, ఆబ్కారీ అధికారులకు సూచించారు. అధిక లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలన్నారు. భూపాలపల్లిలో ప్రతీ వారం పశువుల సంత నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందన్నారు. సంత ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అంబేద్కర్, రాజీవ్‌గాంధీ, ప్రొఫెసర్ జయశంకర్ అలాగే మంజూర్‌నగర్‌లో కూడళ్ల ఏర్పాటుకు అంచనాలు, టెండర్లు పిలువాలని అధికారులను ఆదేశించారు. ఇండ్ల పైనుంచి వెళ్లిన 11 కేవీ విద్యుత్ లైన్ మార్చేందుకు చర్యలు చేపట్టాలని, కలెక్టర్ కార్యాలయం ఎదుట పాత్రికేయులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మురుగునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని, సింగరేణి వినకపోతే చర్యలు తీసుకోవాలన్నారు. బొగ్గు లారీలను కేటీకే– 5 ఇంక్లైన్ మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే, కౌన్సిలర్లు ఫైర్

భూపాలపల్లిలో పనిచేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోవచ్చని ఎమ్మెల్యే కమిషనర్ రాజేశ్వర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనిక శ్రీనివాస్ నాలుగు నెలలుగా స్విమ్మింగ్ పూల్ తీయడం లేదని, క్రీడాకారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమిషనర్‌కు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. సింగరేణి క్వార్టర్స్‌లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్, తాను చెప్పినా పనులు చేయకపోతే కమిషనర్ ఎందుకు ఉన్నట్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిధి వార్డుల్లో వ్యర్థాలు ఎందుకు తొలగించడంలేదని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి సింగరేణి జీఎం ఎందుకు రాలేదని, వాళ్లు రాని సమావేశం నిర్వహించడం దండగేనన్నారు. చెరువు శిఖాల్లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చారని, ప్రభుత్వ భూములు పరిరక్షించకపోతే అధికారులు ఉండి దేనికి అని టీపీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అని కమిషనర్‌ను ప్రశ్నించారు. స్వచ్ఛ వాహనాలకు ఇన్సూరెన్స్ ఎందుకు చేయడం లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే ఏం చేస్తారన్నారు. మీ సొంత వాహనమైతే ఇలానే చేస్తారా? అంటూ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా అధికారులకు నోటీసులు జారీ చేసి త్వరగా స్విమ్మింగ్ పూల్ ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ

గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం, సెప్టెంబర్ 11 : గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా జిట్ట ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బాబురావు, కోశాధికారిగా కృష్ణబాబు, సహాయ కార్యదర్శిగా పర్వతాల అన్వేష్, ప్రచార కార్యదర్శులుగా కిరణ్, క్రాంతి, ఉపాధ్యక్షులుగా నగేశ్, శ్రీను, గౌరవ సలహాదారులుగా గౌరీశంకర్, లక్ష్మణ్‌దేవ్, నాగేశ్వర్‌రావు, సయ్యద్, అజ్మత్‌ఖాన్, కమిటీ సభ్యులుగా కిషన్‌రావు, రవి, విజయ్, కిరణ్, విజయ్, రాకేశ్, మహేశ్, అమరేందర్, చంద్రమోహన్, నాగేశ్వర్‌రావు, స్వామి ఎన్నికయ్యారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

వాజేడు, సెప్టెంబర్ 11 : గుడిసెలు వేసుకొని సంవత్సర కాలంగా నివసిస్తున్న గుడిసెవాసులకు ప్రభుత్వం ఇంటిస్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఐటీఐ కళాశాల సమీపంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలు ఏర్పాటు చేసిన ప్రథమ వార్షిక సభకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జాన్‌వేస్లీ, వెంకటరెడ్డి, ఎండీ దావూద్, బీరెడ్డి సాంబశివ, కొప్పుల రఘుపతి, దామోదర్, దేవయ్య, కృష్ణబాబు, ప్రవీణ్, ముత్తయ్య గుడిసెవాసులు పాల్గొన్నారు.

వర్గీకరణలో ఆర్టికల్ 341ని పరిగణలోకి తీసుకోవాలి

ఏటూరునాగారం, సెప్టెంబర్ 11 : రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని పరిగణలోకి తీసుకుని పెరిగిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్ కోరారు. మండలకేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. శివకుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణపై ఆందోళనలు జరుగుతున్నందున తీర్పును పునఃపరిశీలన చేసి వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాళ్ల రామకృష్ణ, పెయ్యల భిక్షపతి, గద్దల రామ్మూర్తి, సతీశ్, భువనేష్, చిక్కుల రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై కళాజాత

ఏటూరునాగారం, సెప్టెంబర్ 11 : పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ఆట పాటలతో మండల కేంద్రంలో బుధవారం కళాజాత ప్రదర్శన చేపట్టారు. భారీ వర్షాల కారణంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కళాకారులు దీపక్, శంకర్, రవి, బుచ్చన్న, సాగర్, రహీముద్దీన్, రాజేందర్, విజయ్‌కుమార్, సురేశ్, తిరుపతి, కుమార్, నరేశ్, శ్రీలత, సామ్రాజ్యం, శోభ పాల్గొన్నారు.

నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

గణపసముద్రం వద్ద నిమజ్జనం చేసే స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

గణపురం, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు వద్ద వినాయక నిమజ్జన స్థలాన్ని చిట్యాల సీఐ డీ మల్లేశ్, గణపురం ఎస్సై అశోక్ బుధవారం సాయంత్రం పరిశీలించినారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు. వారివెంట పోలీస్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై ఎన్ఆర్‌వో బృందం సమీక్ష

సమీక్షలో పాల్గొన్న ఎన్ఆర్‌వో ప్రతినిధులు, స్థానిక అధికారులు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 11 : గ్రామ స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికపై మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్‌వో(నేషనల్ రిసోర్సు ఆర్గనైజేషన్) కేరళ రాష్ట్ర సెర్ప్ బృందం సమీక్ష నిర్వహించింది. బృంద సభ్యులు సఫదార్, ప్రియాంక తోప్నో, కుడుం బశ్రీలు స్కోప్ స్టడీలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. విద్యా, వైద్య, ఐకేపీ, ఐసీడీఎస్, ఐటీడీఏలకు చెందిన అధికారులతో మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి వివరాలను తెలుసుకున్నారు. సమీక్షలో ఎంపీవో కుమార్, మెడికల్ ఆఫీసర్ సుమలత, సీడీపీవో ప్రేమలత, డీపీఎం వేణుగోపాల్‌రెడ్డి, ఏటీడీవో దేశీరాం నాయక్, ఎంఈవో మల్లయ్య, ఏపీఎం సతీశ్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో చరణ్‌రాజ్, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్

గండ్ర హరిశ్‌రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 11 : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సుభాష్ కాలనీ వరసిద్ధి వినాయకుడిని మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు దాసరి బ్రహ్మారెడ్డి, భూక్యా హీరోలాల్, కొండపాక రాజేశ్, శివ, కట్ట నరసింహాచారి, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, అంబటి భూమయ్య, చల్ల రమేశ్, సోమనేని తిరుపతి, కంచు రాజేందర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ చేపట్టిందని, నూతన ఓటరు నమోదు, చిరునామా మార్పు, పోలింగ్ కేంద్రం మార్పునకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులను నూతన ఓటరుగా నమోదు చేస్తారని తెలిపారు. 1 జనవరి 2025ను ప్రామాణికంగా తీసుకుని ఓటరుగా నమోదు చేయనున్నట్లు చెప్పారు. ముసాయిదా ఓటరు జాబితా 29 అక్టోబర్ 2024 ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ, డిసెంబర్ 24 వరకు పరిష్కరించనున్నట్లు తెలిపారు. 1 జనవరి 2025న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తామని, 6 జనవరి 2025న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.

'పోటీల్లో విజయ పతాకాన్ని ఎగురవేయాలి'

మాట్లాడుతున్న సింగరేణి ఇన్‌చార్జి జీఎం వెంకటరామరెడ్డి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11: కోల్ ఇండియా పోటీల్లో సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేయాలని భూపాలపల్లి ఇన్‌చార్జి జీఎం టీ వెంకటరామరెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం–3, భూపాలపల్లి ఏరియా స్థాయి బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి జీఎం వెంకటరామరెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆటను ప్రదర్శించి ఏరియా స్థాయిలో విజేతలుగా నిలువాలని, జరుగబోయే రీజినల్ స్థాయి పోటీల్లో గెలుపొంది, కోల్ ఇండియా పోటీల్లో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవికుమార్, క్రీడల గౌరవ కార్యదర్శి పీ శ్రవణ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

- డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్
- ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ సభ

రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్

ములుగురూరల్/ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 11 : రక్తదానం మరొకరికి ప్రాణదానమని డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్ అన్నారు. అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రం, ఏటూరునాగారం, వెంకటాపురం(నూగూరు) మండల కేంద్రాల్లో అటవీశాఖ అధికారులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ములుగు, తాడ్వాయి డివిజన్ పరిధిలోని ఫారెస్టుశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డీఎఫ్‌వో తోపాటు 80మంది అధికారులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ అటవీ సంపదతోపాటు వన్య ప్రాణులను కాపాడటంలో ఫారెస్టు ఉద్యోగులు వృత్తి ధర్మాన్ని పోషించి తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. వారిని స్మరించుకుంటూ రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం దాతలకు ఆయన సర్టిఫికెట్లను అందించారు. ఏటూరునాగారంలో ఎఫ్‌డీవో రమేశ్ పాల్గొని రక్త దానం చేసి మాట్లాడారు. వెంకటాపురం(నూగూరు)మండలకేంద్రంలో వెంకటాపురం, వాజేడు మండలాల అటవీశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అటవీశాఖ అధికారి చంద్రమౌళి ప్రారంభించారు. అనంతరం అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, ఎఫ్ఆర్వోలు డోలి శంకర్, సత్తయ్య, ఎల్లయ్య, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఏటూరునాగారంలో సామాజిక వైద్యశాల సూపరిండెంటెంట్ సురేశ్‌కుమార్, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు అబ్దుల్ రెహమాన్, షకీల్‌పాషా, చంద్రమొగిళి, బాలరాజు, మాళవి పీతల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు నరేందర్, అప్పసరున్నీసా, కోటేశ్వర్, శోభన్, సెక్షన్ ఆఫీసర్లు, బీటు ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది, ల్యాబ్ ఇన్‌చార్జి మురళీ, మల్లికాంబ, నిర్మల, పవన్, బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ సభ్యులు వహీద్, ఖాజాపాషా, మెరుగు హరీశ్, గండపెల్లి సుఖేశ్, మున్నా, కిరణ్, సాయి, నగేశ్, రాజేందర్, ఏటూరునాగారం, వెంకటాపురం డివిజన్ పరిధిలోని రేంజ్‌లతోపాటు మంగపేట, పస్రా రేంజ్‌లకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'కు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క

ములుగు, సెప్టెంబర్11, (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీన నిర్వహించే ప్రజాపాలన సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లాలో నిర్వహించే వేడుకల్లో సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి ప్రసంగించనున్నారు.

ఆలయంలోహోమం చేస్తున్న అర్చకులు

లోక కల్యాణార్థం కాళేశ్వరంలో హోమం

కాళేశ్వరం, సెప్టెంబర్ 11 : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లోక కల్యాణార్థం క